వర్జీనియా పొగాకు ధరల పెంపు

అశ్వారావుపేట టౌన్, జూలై 20: వర్జీనీయా పొగాకు ధరలు గణనీయంగా పెరగడంతో సాగుదారుల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. ఏపీలోని జంగారెడ్డిగూడెం వర్జీనీయా పొగాకు వేలం కేంద్రంలో శనివారం పొగాకు బేళ్ల విక్రయాలు జరిగాయి. వేలం కేంద్రం-32కు వచ్చిన మొత్తం 474 బేళ్లకుగాను 415, వేలం కేంద్రం-18లో 417 బేళ్లకుగాను 334 అమ్మకాలు జరిగాయి. కిలో పొగాకు ధర అత్యధికంగా రూ.399, అత్యల్పంగా రూ.235 పలికింది.

గిరిజనేతరులకు రుణమాఫీ చేయాలి

ఆళ్ళపల్లి, జూలై 20: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫి జాబితాలో తమ పేర్లు లేవని, ఆర్హుల ఎంపీకలో తప్పులు జరిగాయాంటూ మర్కోడు గ్రామానికి చెందిన రేసు వెంకన్న, యాసారపు బాబు, కాసబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. 2004, 2014, 2019 ప్రభుత్వాల హాయంలో రుణీ మాఫీ అయ్యిందని, ఇటీవల ప్రకటించిన జాబితాలో తమ పేర్లు రాలేదని అన్నారు. మ్యానువల్ పద్ధతిగా ఇచ్చిన రుణాలను కుడా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కొర్రీలతో తాము రుణమాఫీ కొల్పోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

పరీక్ష ప్యాడ్లు అందిస్తున్న రాకేశ్

అన్నపురెడ్డిపల్లి, జూలై 20: మండలంలోని ఎర్రగుంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, జామెట్రీ బాక్సులను బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ రాకేష్ శనివారం పంపిణీ చేవారు. హెచ్ఎం ఆనంద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACIDENTS CLAIM TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT HANUMAKONDA

M.V.O.P.No 115 Of 2023

Between:
P. Srinu, S/o.Dharmaiah, Age: 34 years. Occu: Agriculture Coolie, R/o, Chalval, Govindaraopet, Mulugu district, presently Residing at: H.No. 3-7-119, Kumarpally, Hanumakonda district. ...Petitioner

And

1. Tiparapu Shiva
2. Vankdoth Ramesh
3. Banoth Ramesh
4. The Branch Manager Oriental Insurance company ..Respondents

NOTICE

TO
R2) Vankdoth Ramesh, S/o. Thavurya, Age:40 years, Occu: Second owner of the crime vehicle, R/o. H.No. 3-58/A, Gundala, Bhadradri Kothagudem district.

Whereas above named petitioner filed above M.V.O.P., for claiming compensation against the respondents on account of injuries sustained by the petitioner in a motor vehicle accident. The above case is posted to 08-08-2024 for filing objection if any with regard to the relief sought by the petitioner.

Therefore, it is hereby informed that if you the above addressee has any objections, or claims, in the above subject matter, may appear in person or through an advocate and file your written objections if any, before the above court on 08-08-2024 at 10.30 A.M. otherwise the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
Date: -07-2024, Hanumakonda
Sd/- **T. SRIDHAR, J. MEGHANATH**
ADVOCATES, H.No. 3-8-36, Kumarpally, Hanumakonda district.

వర్షాలు.. వరదలు.. ఆగలేదు

అన్నపురెడ్డిపల్లి : మత్తడి పోస్తున్న నర్సపాలెం చెరువు

చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి, జూలై 20: వర్షాలు ఆగలేదు, వరదలు ఆగలేదు. చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో శనివారం కూడా జోరుగా వర్షం కురిసింది. అన్నపురెడ్డిపల్లి మండలంలోని నర్సపాలెం చెరువు మత్తడి పోస్తున్నది. కట్టుగూడెం-అబ్బుగూడెం గ్రామాల మధ్య వాగు ప్రవాహ ఉధృతితో రోడ్డు మునిగింది. రాకపోకలు నిలిచిపోయాయి. పొలాల్లోకి వరద నీరు భారీగా చేరింది. కుంటలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. పత్తి మొక్కలు దెబ్బతింటాయేమోనని, వరి నారు మడుల్లో చీడపీడల బెడద పెరుగుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. చంద్రుగొండ మండలం తిప్పనపల్లి ముస్లిం కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తరగతి గదుల్లోకి నీళ్లు వచ్చాయి.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

టేకులపల్లి, జూలై 20: మండలంలో వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి.సురేష్ కోరారు. ఆయన శనివారం విధుల్లో చేరిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ తీగలపై చెట్లు పడిపోవచ్చని, లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరవచ్చని అన్నారు. అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

పంట నష్టం సర్వే

అశ్వారావుపేట రూరల్, జూలై 20: వర్షాలు-వరదలతో పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు శనివారం మండలంలోని నారాయణపురం, గుమ్మడవల్లి, జగన్నాథపురం గ్రామాల్లో సర్వే చేపట్టారు. దీనిని డీఏవో ఆజ్జల్ బేగం పర్యవేక్షించారు.

జూలూరుపాడులో భారీ వర్షం

జూలూరుపాడు, జూలై 20: మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షంతో జన జీవనం స్థంభించిపోయింది. మండలంలోని రాంపురంతండా, వినోభానగర్, గుండెపుడి గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి వర్షపు నీరు చేరింది. అలుగువాగు, తుమ్మల వాగు, ఎర్రవాగులో లెవల్ చెప్టాల మీదుగా వరద ప్రవహిస్తుండడంతో అధికారులు వాహన రాకపోకలను నిలిపివేశారు. ఎస్సై బానోత్ రాణాప్రతాప్, ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి పంచాయతీ సిబ్బంది వాగులను పరిశీలించారు.

వాగుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

గుండాల, జూలై 20: కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవాహిస్తున్న వాగుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ రవీందర్ అన్నారు. శనివారం మండలంలోని ఏడు మెలికల వాగు, మల్లన్న వాగులను తహసీల్దార్ ఇమ్మానుయేల్, ఎంపీడీవో సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు అధికారులు సూచనలు పాటించాలని తెలిపారు. పశువుల కాపరులు, ప్రజలు వాగులు దాటకుండా చూడాలన్నారు. ఎవరైన వాగులో చిక్కుకుపోతే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

ఆళ్లపల్లిలో..

ఆళ్ళపల్లి, జూలై 20: మండలంలో ప్రవాహిస్తున్న వాగుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీవో, ఇన్‌చార్జ్ ఎంపీడీవో బత్తుల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని కిన్నెరసాని నదిని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రవాహిస్తున్న వాగులను ప్రజలు దాటవద్దని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మణుగూరులో జోరు వర్షం

మణుగూరు టౌన్, జూలై 20: మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి శనివారం వరకు కురిసిన వర్షంతో వాగులు వంకలు పొంగిపొర్లాయి. మణుగూరులో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. మున్సిపాలిటీలోని వినాయకనగర్ ముంపునకు గురవడంతో తహసీల్దార్ రాఘవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు పరిశీలించారు. సింగరేణి విప్పలసింగారం ఏరియాల నుంచి వస్తున్న వరదను వెంటనే మళ్లించాలని ఏరియా జీఎంకు వివరించారు. వినాయకనగర్ ముంపునకు గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తహసీల్దార్ రాఘవరెడ్డి తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బూర్గంపాడు, జూలై 20: వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సతీష్ తెలిపారు. మండల పరిధిలోని గోదావరి పరీవాహక ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించారు. రెండు రోజులు వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున అవసరమైతే తప్ప బయటికి రావద్దని తెలిపారు. ఎస్సై రాజేష్, అదనపు ఎస్సై నాగబిక్షం, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

డీపీవో ఆకస్మిక పర్యటన

బూర్గంపాడు, జూలై 20: జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మండలంలో శనివారం ఆకస్మికంగా పర్యటించారు. గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని అన్నారు. జిల్లా పంచాయతీ ఏవో, కొత్తగూడెం ఇంచార్జి డీఎల్‌పీవో రమణ, మండల పంచాయతీ అధికారి సునీల్ పాల్గొన్నారు.

16.2 అడుగులకు చేరుకున్న గోదావరి

దుమ్ముగూడెం, జూలై 20: దుమ్ముగూడెం మండంలోని హెడ్ లాక్‌ల వద్ద గోదావరి వరద 16.2 అడుగులకు చేరుకుంది. గోదావరి క్రమక్రమంగా పెరుగుతూ సాయంత్రానికి 16 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు అప్రమత్తమై లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎగువ ప్రాంతాలకు తరలించేందుకు సన్నద్ధమవుతున్నారు. వరద పెరిగే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

పర్ణశాల, జూలై 20: దుమ్ముగూడెం మండలం పర్ణశాల పుణ్యక్షేత్రం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. చిన్నగుబ్బలమంగి వాగు అలుగుపడి కే.లక్ష్మీపురం వద్ద పెద్దనల్లబెల్లి గ్రామాల మధ్య రవాణాకు అంతరాయం కలిగింది. అధికారులు, ప్రజాప్రతినిధులు ముంపు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కుండపోత వర్షానికి సున్నంబట్టి ప్రధాన రహదారిపై వాగు నీరు చేరింది. పర్ణశాల వద్ద సీతవాగు పొంగడంతో నారచీరెల ప్రాంతం పూర్తిగా నీట మునిగింది. తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో ముత్యాలరావు, సీఐ అశోక్‌కుమార్, ఎంపీపీ రేసు లక్ష్మి, ఎస్సై వెంకటప్పయ్య, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది తదితరులు వరదలను పర్యవేక్షించారు.

వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

భద్రాచలం డీఎల్పీవో సుధీర్‌కుమార్

కరకగూడెం, జూలై 20: భారీ వర్షాలు, వరదల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం డీఎల్పీవో సుధీర్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం మండలంలోని చిరుమళ్ల వంతెన, సమత్‌భట్టుపల్లి పరిధిలోని బూడిదవాగు, రఘునాథపాలెం వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దినేష్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో దేవావర కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో రోడ్డుపై నిలిచిన నీటిలో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

చండ్రుగొండ: తిప్పనపల్లి పాఠశాలలో వరద నీరు

చప్టాపై వరదనీరు ప్రవహిస్తుండడంతో వాహన రాకపోకలను నిలిపివేసిన అధికారులు

పర్ణశాలవద్ద ఉధృతంగా ప్రహిస్తున్న గోదావరి

అశ్వారావుపేట రూరల్: పంట నష్టం సర్వే చేస్తున్న వ్యవసాయ అధికారులు

అవయవదానం

రామవరం, జూలై 20: బ్రెయిన్ డెడ్ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియా గౌతంపూర్‌కు చెందిన పెద్ది కొమరమ్మ (72) అవయవ దానానికి కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. ఈ నెల 16న జరిగిన ఆటో తలిగాయపడిన కొమరమ్మ సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో, అక్కడ నుంచి హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చేర్పించారు. ఐదు రోజులుగా చికిత్సకు ఏ మాత్రం స్పందించడం లేదు. దీంతో బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు గుర్తించి కొమరమ్మ కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు అవయవదానానికి అంగీకరించడంతో జీవన్‌దాన్‌కు అప్లై చేయగా వెనువెంటనే అవయవాలను తరలించారు.

జనావాసంలోకి వచ్చిన జింక..

అటవీ అధికారులకు అప్పగింత

చుంచుపల్లి, జూలై 20: మండలంలోని వనమానగర్ పంచాయతీలో శనివారం ఉదయం జనావాసంలోకి వచ్చిన జింకను చూసిన వీధి కుక్కలు తరుముతుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. కుక్కల బారి నుంచి జింకను రక్షించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అటవీశాఖ అధికారులు విజయసాగర్, రాము అక్కడికి చేరుకొని జింకకు ప్రథమ చికిత్స చేసి అటవీ ప్రాంతంలో వదిలారు. గ్రామస్తులు శ్రీను, రవి, రాజు, గోపాల్‌ను అధికారులు అభినందించారు.

పంటలపై రైతులు శ్రద్ధ వహించాలి

పాల్వంచ రూరల్, జూలై 20: కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్నందున పత్తి పంట వేసిన రైతులు తగు జాగ్రతలు తీసుకోవాలని ఏవో శంకర్ అన్నారు. మండలంలోని దంతెలబోర, సంగం, నారాయణరావు పేట గ్రామాల్లో శనివారం ఆయన నీట మునిగిన పత్తి పంటలను పరిశీలించారు.

అధికారుల అలసత్వం వల్లే 'పెదవాగు'కు గండి

మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట రూరల్, జూలై 20 : అధికారుల అలసత్వం వల్లే పెదవాగు ప్రాజెక్టుకు గండి పడిందని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే రైతులకు ఇటువంటి పరిస్థితి వచ్చేదికాదని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం గుమ్మడవల్లి సమీపంలోని పెదవాగు ప్రాజెక్టుకు గండిపడిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975లో మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఏజెన్సీ ప్రాంతాల గిరిజనుల అభివృద్ధి కోసం పెదవాగు ప్రాజెక్టును నిర్మించారన్నారు. ఆ ప్రాజెక్టుతో రైతులు రెండు పంటలు పండించుకొని హాయిగా జీవిస్తున్నారని అన్నారు. అధికారుల నిర్ల క్ష్యం వల్ల జరిగిన తప్పుకు నిరుపేదల కుటంబాలు, చిన్న, సన్నకారు రైతులకు తీవ్రనష్టం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. వరద కారణంగా వేసిన ఇసుకమేటలను ప్రభుత్వమే తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు చొరవ తీసుకుని వెంటనే ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుకు గండిపడడం వల్ల ఈ ఏడాది వ్యవసాయం చేసే పరిస్థితి లేనందున వారికి ఉపాధి కల్పించాలని కోరారు. గతంలో తాను బూర్గంపాడు, అశ్వారావుపేట ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రాజెక్టు అభివృద్ధికి చాలా నిధులు కేటాయించినట్లు తెలిపారు. డీఈఈ, ఏఈ, కిందిస్థాయి సిబ్బంది లేరని, ఆ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వరదలో చిక్కుకుని ప్రాణాలతో బయటపడిన డీసీసీబీ డైరెక్టర్ నిర్మల పుల్లారావు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ అంకత మల్లికార్జునరావు, కాసాని చంద్రమోహన్, పొట్టా రాజులు, సత్యవరపు సంపూర్ణ, మోటూరి మోహన్, గుమ్మడవల్లి నాయకులు పాల్గొన్నారు.

పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాశం పరిశీలనకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే తాటి

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

అశ్వారావుపేట టౌన్, జూలై 20: పెదవాగు ప్రాజెక్ట్ ముంపు గ్రామమైన కొత్తూరులో శనివారం విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. కొత్తూరు గ్రామ శివారులో నివాసముంటున్న చాపర్ల వేణుమురళీకృష్ణ(35), పంచాయతీ మోటర్లకు ఎలాంటి మరమ్మతులు వచ్చినా చేస్తుంటాడు. పెదవాగు ప్రాజెక్టు కట్ట తెగడంతో కొత్తూరు గ్రామంలోని కొన్ని ఇళ్లలోకి వరద నీరు చేరింది. బురదమయంగా మారిన ఇళ్లను శుభ్రం చేసేందుకు గ్రామస్తులకు నీరు అవసరమైంది. పంచాయతీ మోటర్ స్టాటర్ ఆన్ కాకపోవడంతో మరమ్మతు చేశాడు. ఆ తర్వాత, స్టాటర్ నుంచి మోటర్‌కు వెళ్లే విద్యుత్ వైర్లను పైకి కడుతుండగా ఒక్కసారిగా షాక్ తగిలి పడిపోయాడు. విద్యుత్ వైర్ల నుంచి ఆయనను స్థానికులు వేరుచేసి, గుమ్మడివల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స డాక్టర్ చికిత్స చేస్తుండగానే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం అశ్వారావుపేట వైద్యశాలకు తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మురళీకృష్ణకు భార్య, నాలుగు సంవత్సరాల వయసున్న చిన్నారి, వృద్ధులైన తల్లిదండ్రులు ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

అశ్వారావుపేట టౌన్, జూలై 20: వర్షాలు-వరదల నేపథ్యంలో అశ్వారావుపేట పంచాయతీలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వీటిని శనివారం జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) చంద్రమౌళి పరిశీలించారు. ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండడాన్ని గమనించి, సంబంధిత స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

దమ్మపేటలో..

దమ్మపేట, జూలై 20: దమ్మపేట, మందలపల్లి తదితర పంచాయతీల్లో పారిశుధ్య పరిస్థితిని ఎంపీడీఓ రవీంద్రారెడ్డి, ఎంపీవో రామారావు శనివారం పరిశీలించారు. ఎక్కడా మురుగు నీటి నిల్వలు లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

ఇల్లెందులో..

ఇల్లెందు రూరల్, జూలై 20: ఇల్లెందులోని 2,15,18 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు శనివారం కౌన్సిలర్లతో కలిసి పర్యటించారు. పారిశుధ్య పరిస్థితిని పరిశీలించారు.

అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం అర్బన్, జూలై 20: వర్షాలు, వరదలతో ఎలాంటి నష్టం వాటిల్లకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో వర్షాలు, వరదలపై శనివారం ఆయన సమీక్షించారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తే అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. వర్షాల కారణంగా నిర్వాసితులుగా మారిన కుటుంబాలు తలదాచుకునేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని చెప్పారు. సమావేశంలో ఆర్డీవో మధు, డీఎస్పీ శ్రీనివాస్, డీఈవో వెంకటేశ్వరచారి, విద్యుత్‌శాఖ డీఈ నందయ్య, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మిర్చి లారీ స్వాధీనం..

భీమడోలు పోలీసులకు అప్పగించిన సీఐ సతీష్‌కుమార్

మణుగూరు టౌన్, జూలై 20: గుంటూరు నుంచి మిర్చి లోడ్‌తో పాట్నా వెళ్లాల్సిన లారీని దారి తప్పించి మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురంలో ఉంచిన లారీని మణుగూరు పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. సీఐ సతీష్‌కుమార్ కథనం మేరకు.. గుంటూరు నుంచి లారీ మిర్చి లోడై పాట్నా వెళ్లాల్సి ఉంది. కొందరు వ్యక్తులు ఏలూరు బైపాస్ వద్ద లారీ డ్రైవర్‌ని దించి ఆ లారీని దొంగతనంగా మున్సిపాలిటీలోని కమలాపురంలో ఉంచారు. అనుమానాస్పదంగా ప్రవర్తిస్తున్న నలుగురు వ్యక్తులతో పాటు మిర్చి లారీ ఉండడంతో పోలీసులు వివరాలు సేకరించి లారీని నలుగురు వ్యక్తులతో పాటు కారును అదుపులోకి తీసుకుని విచారించారు. లారీని గుంటూరు నుంచి దొంగిలించి మణుగూరులో ఉంచినట్లు అంగీకరించారు. కాగా భీమడోలులో ఇప్పటికే కేసు నమోదై ఉండడంతో మిర్చి లోడు లారీని, కారుతో పాటు నలుగురు వ్యక్తులను భీమడోలు పోలీసులకు అప్పజెప్పినట్లు వివరించారు.

వరద బాధితులకు ప్రభుత్వ అండ

ఆర్డీవో మధు

అశ్వారావుపేట రూరల్, జూలై 20: వరద బాధితులను ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుంటుందని కొత్తగూడెం ఆర్డీవో మధు అన్నారు. మండలంలోని పెదవాగు ప్రాజెక్టుకు గండి పడిన ప్రదేశాన్ని, ఇసుక మేటలు వేసిన భూములను తహసీల్దార్ కృష్ణప్రసాద్‌తో కలిసి శనివారం పరిశీలించారు. గుమ్మడవల్లి, కొత్తూరు గ్రామాల్లో ఇళ్లు కోల్పోయిన వారిని పరామర్శించారు. 44 గుడిసెలు పూర్తిగా దెబ్బతిన్నాయని, 21 ఇళ్లు, మూడు కచ్చా ఇళ్లు, 42 పశువుల కొట్టాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని చెప్పారు. పూర్తిగా దెబ్బతిన్న గుడిసెకు రూ.4100, పాక్షికంగా దెబ్బతిన్న పక్కా ఇంటికి రూ.5200, కచ్చా ఇంటికి రూ.3200, పశువుల కొట్టానికి రూ.2100 చొప్పున ఇవ్వనున్నట్లు వివరించారు. ఇందుకుగాను మొత్తం రూ.3,94,700 మంజూరు చేసినట్లు తెలిపారు. పెదవాగు ప్రాజెక్టు వరద బాధితులకు గుమ్మడవల్లి ప్రభుత్వ పాఠశాల్లో పునరావాసం కల్పించామన్నారు. గుమ్మడవల్లిలో విద్యుత్తును పునరుద్ధరించినట్లు చెప్పారు. ఆర్ఐ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడవల్లి బాధితులతో మాట్లాడుతున్న ఆర్డీవో మధు

నర్సరీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

ఐటీడీఏ పీవో రాహుల్

చుంచుపల్లి, జూలై 20: ఐటీడీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న గరిమెళ్లపాడులోని నర్సరీని ఇంకా అభివృద్ధి చేయడానికి సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శనివారం మండలంలోని గరిమెళ్లపాడు నర్సరీని ఆయన సందర్శించారు. ప్రస్తుతం నర్సరీ పెంపకం, పండ్ల తోటల పెంపకం తీరు బాగుందని, ఇంకా 50 శాతం వరకు ఖాళీగా స్థలంలో పండ్ల, ఇతర మొక్కలను నాటాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఐటీడీఏ ఉద్యాన అధికారి అశోక్, ఎన్ఆర్ఈజీఎస్ టీఏ నాగరాజు, డీఆర్‌డీఏ ప్లాంటేషన్ మేనేజర్ రాజు, కృష్ణ, విజ్ఞాన కేంద్రం సైంటిస్టు శివ పాల్గొన్నారు.

108 వాహనంలో గర్భిణీ ప్రసవం

జూలూరుపాడు, జూలై 20: మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన గర్భిణీకి 108 వాహనంలో శనివారం ప్రసవం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన దొడ్డ మానసకు పురిటినొప్పులు రావడంతో గ్రామంలోని ఆశావర్కర్ విజయ ద్వారా 108 వాహనానికి సమాచారమిచ్చారు. వాహనంలో రామవరంలోని మాతాశిశు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో గర్భిణీకి పురిటినొప్పులు అధికం కావడంతో ఆశావర్కర్ విజయ సహాయంతో ఈఎంటీ రవి ఆమెకు ప్రసవం చేశారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. అనంతరం వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బందిని, ఆశవర్కర్ విజయను కుటుంబ సభ్యులు అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

జూలూరుపాడు, జూలై 20: మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు ఆయన స్వగృహంలో శనివారం వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఆయన వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాన్ని కూల్చివేయండి

జూలూరుపాడు, జూలై 20: మండల కేంద్రంలోని పెండేల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో శిథిలావస్థకు చేరిన భవనాన్ని కూల్చివేయాలని పాఠశాలలో శనివారం ఐఈడీ కోర్డినేటర్ సైదులు, టెక్నికల్‌విభాగం సతీష్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ప్రధానోపాధ్యాయులు బానోత్ నేతాజీ, ఉపాధ్యాయులు సీతారాములు, విజయలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ఎస్పీ కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే'

కొత్తగూడెం క్రైం, జూలై 20: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇక నుంచి ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే' నిర్వహించనున్నట్లు ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు శనివారం వెల్లడించారు. ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

సున్నంబట్టి వద్ద మృతదేహం లభ్యం

పర్ణశాల, జూలై 20: దుమ్ముగూడెం మండలం సున్నంబట్టి గోదావరి వద్ద శనివారం వరదకు కొట్టుకొచ్చిన మృతదేహం లభ్యమైంది. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి శుక్రవారం ఆలుబాకా గ్రామం వద్ద గోదావరిలో గల్లంతైన బనారి రాజు (45) మృతదేహంగా గుర్తించి బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం భద్రాచలం ఏరియా ఆస్పత్రి తరలించారు.

సివిల్స్ అభ్యర్థుల